# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 95 | విశాఖపట్నం | 4-1-2026 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 95 | VISAKHAPATNAM | 4-1-2026 SUNDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు అంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.
ప్రతి వార్త ఉన్నది ఉన్నట్లుగా రాసి చూపిద్దాం రండి...
ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902


## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన

# ప్రారంభం: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్- డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో- ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. 1బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం వాటాను ఆకర్షించడం గమనార్హం.

## కొండగట్టు ఆంజనేయస్వామిని

# దర్శించుకున్న పవన్



**జగిత్యాల, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, తనకు కొండగట్టు ఆంజనేయ స్వామిపై ఉన్న అచంచల భక్తిని మరోసారి చాటుకున్నారు. తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ఉన్న ఈ ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని శనివారం సందర్శించిన ఆయన, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో జరిగిన ఓ పెను ప్రమాదం నుంచి తనను కొండగట్టు అంజన్నే కాపాడారని, ఇది తనకు పునర్జన్మ లాంటిదని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో, ఈ ప్రాంతంలోనే తాను హై-టెన్షన్ విద్యుత్ తీగల ప్రమాదం నుంచి అదుతేంగా బయటపడ్డానని పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. ఆ స్వామి ఆశీస్సులతోనే తాను ప్రాణాలతో ఉన్నానని, అందుకే "కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది" అని బలంగా నమ్ముతానని తెలిపారు. అడుగడుగునా ధైర్యాన్ని, బలాన్ని ఇచ్చి నడిపిస్తున్నది కూడా ఆ అంజన్న స్వామేనని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిధులతో చేపట్టనున్న రూ.35.19 కోట్ల అభివ ృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో 96 గదులతో కూడిన విశాలమైన సత్రం, దీక్షా విరమణ కోసం ఒకేసారి 2,000 మంది భక్తులు (తరువాయి 2వ పేజీలో)

# 7వ సీడ్ యాక్సెస్ రోడ్డు కోసం భూసేకరణ : నారాయణ

**తూళ్లూరు, పతాకం న్యూస్:** రాజధాని అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ ద్వారా భూములు తీసుకోవడం జరుగుతుందని పురపాలక, పట్టణాభివ ృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. ఈనెల 7వ తేదీ నుంచి భూసేకరణ ద్వారా భూములు తీసుకునే ప్రక్రియ చేపడతామని ఆయన చెప్పారు. రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ, సెక్రటరీ, జడ్జీలు, మంత్రుల బంగ్లాలను మంత్రి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి ఇంకా 4.50 ఎకరాలు రావాల్సి ఉంది. 2 ఎకరాలు ఇచ్చేందుకు భూమి యజమానులు సిద్ధంగా ఉన్నారు. ఒకవేళ ఇవ్వని పక్షంలో 4.5 ఎకరాలను భూసేకరణ ద్వారా తీసుకుంటాము. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు ఇచ్చాము. (తరువాయి 2వ పేజీలో)



# ఏపీ అగ్రస్థానంలో నిలవడం గర్వకారణం: అనిత

**అమరావతి, పతాకం న్యూస్:** పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా- సీఎంఐఈ విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత పేర్కొన్నారు. 2025 ఏప్రిల్ -- డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వ ృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు.



## దేవరాపల్లిలో కల్తీ మద్యం త్రాగి ముగ్గురు మృతి..

# రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి: సీపీఎం

**దేవరాపల్లి, పతాకం న్యూస్:** దేవరాపల్లి మండల కేంద్రంలో రెండు రోజుల వ్వవదిలో కల్తి మద్యం త్రాగి ముగ్గురు వ్యక్తులు మృతి, చనిపోయిన కుటుంబాలకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు శనివారం విలేకరులతో మాట్లాతూ దేవరాపల్లి మండల పరిదిలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు బరితెగింపుకు పూనుకుంటున్నారని పేర్కొన్నారు ప్రతి గ్రామంలోను విచ్చల విడిగా బెల్ట్ షాపులు నిర్వహణ చేస్తు పేదలు కష్టాన్ని దోచుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలో కల్తీ మద్యం త్రాగి రెండు రోజుల వ్వవదిలో గోకాడ శ్రీను, అల్లు అప్పారావు,షేక్ దర్గా ముగ్గురు చని పోవడం జరిందని దీనికి ప్రభుత్వం పూర్తి బాద్యత వహించి కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని మద్యం బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. మద్యం,దుకాణాలు,యాజమాన్యాలు చిన్న







చిన్న గ్రామాల్లో కూడా కిల్లి కోట్టుషాప్ ల్లోను టి,కోట్టు షాప్ ల్లోను పాన్ షాపుల్లోను లైసెన్సులు లేని దాబా ల్లోను, సైతం విచ్చల విడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వ హిస్తున్నారని చిన్న పిల్లలు మహిళలు నిత్యం తిరుతున్న రోడ్లు పక్కన బెల్ట్ షాపులు నిర్వ హించడం చట్టాన్ని విశ్మరించడం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల ప్రభుత్వం కేటాయించిన ఎమ్మార్పీ ధరల కంటే బెల్ట్ షాపులో ఒక బాటిల్ దగ్గర అదనంగా 50 నుండి 100 రూ,అదనంగా వసూలు చేస్తున్నారని అన్నారు.గ్రామాల్లో మద్యం విక్రయించడానికి అనాధకారిక వేలం పాటలు లక్షల్లో నిర్వహించి బెల్టు షాపులు యజమానులు సొమ్ము చేసు కుంటున్నారని తెలిపారు.

అక్రమ అమ్మకాలు జరగడంతో సామాన్యులు నిరు పేదలు కూలీలు జేబులు ఖాళీ అవు తున్నాయని తెలిపారు గ్రామాల్లో దర్జాగా మద్యం విక్రయాలు నిర్వ హించడం వల్ల మద్యం పట్ల ఎక్కువ శాతం యువత మద్యానికి బానిసలు అవుతున్నారని దీని వలన మహిళలు మైనర్ బాలికపై హత్యచారాలు క్రైమ్ రేటు పెరు గుతుందని తెలిపారు నిభందనులు ప్రకారం మద్యం షాపులకు గ్రామానికి 200 మీటర్లు దూరంలో ఉండాలని బడి,గుడి ఆర్ టి సి కాంప్లెక్స్ వంటి ప్రదేశాల్లో పెట్టరాదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం షాపులు నిర్వహించడనప్పుడు కనీసం కీలోమీటరు (తరువాయి 2వ పేజీలో)


APTEL/25/A2082
పతాకం న్యూస్
PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..
అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..
పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## 'మొట్టికాయలు'

రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లోని బాలబాలికల మరణాలపై హైకోర్టు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసి హాస్టల్స్‌లోని బాలబాలికలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్న నేపథ్యంలోనైనా ఏలికలు తగురీతిన స్పందిస్తారా? లేక యథాలాపంగా పాలన సాగిపోతుందో ప్రభుత్వ యంత్రాంగం కదలిక, కార్యాచరణ ద్వారానే తెలుస్తుంది. హాస్టల్ విద్యార్థుల వెతలగురించి ఇప్పటికిప్పుడే హఠాత్తుగా హైకోర్టు మొట్టికాయలు వేయలేదు. వసతిగృహ విద్యార్థుల దుస్థితిపై కొన్ని దిన పత్రికలు ధారావాహికలు ప్రచురించాయి. ఎలక్ట్రానిక్ మీడియా కూడా కొన్ని కథనాలిచ్చింది. విద్యార్థి సంఘాలు ఆందోళనలు గావించినా సర్కారులో మాత్రం చలనం నామమాత్రమే కావడం విచారకరం. 2016 నుంచి ఇప్పటి వరకు 45 మంది బాలబాలికలు చనిపోయారని హైకోర్టు గుర్తించింది. రికార్డుల్లో నమోదు కాని మరణాలింకెన్నో! హాస్టళ్లలో పిల్లలు జ్వరం, కడుపు నొప్పి, కంటి ఇన్‌ఫెక్షన్, బ్లడ్ ఇన్‌ఫెక్షన్ వల్ల చనిపోతున్నారని అధికారులు చెబుతున్నారని, వాటిని ముందుగా నివారించేందుకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని హైకోర్టు ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. ఈ విషయంలో అధికారులు తమ విధులను నిర్వహించడంలో విఫలమయ్యారని తప్పుబట్టింది. జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఇతర అధికారులు ప్రతి 15 రోజులకోసారి సంక్షేమ హాస్టళ్లను సందర్శించి రాత్రి అక్కడ బస చేయాలంటూ 2023 జులై 14న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ 46ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. అసాధారణ రీతిలో సాంఘిక సంక్షేమ శాఖ కింద నమోదు చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంతకంతో జారీ అయిన ఆ 50 పేజీల జిఓ లో స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్ (ఎస్‌ఓపి) వివరించారు. ఆ జిఓ లోనే పేర్కొన్నదాన్నిబట్టి అప్పటి ముఖ్యమంత్రి ఫిబ్రవరి 6న, ఆ తరువాత మార్చి 15న రెండు సమీక్షా సమావేశాల్లో ఇచ్చిన సూచనలకు అనుగుణంగా నాలుగు మాసాల తరువాత జులై 14న జిఓ జారీ చేశారు. ఎస్‌ఓపి అమలు అరకొరగానే జరిగింది కనుకనే హాస్టళ్లు ఈ దీన స్థితిలో వున్నాయి. ఇక హాస్టళ్లలో మౌలిక సదుపాయాల పరిస్థితీ అంతంత మాత్రమే! పిల్లలకు రక్షిత మంచి నీటిని ఇవ్వడమే సర్కారుకు కష్టమైపోతోంది. పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం హాస్టళ్లలో 86 మంది గిరిజన విద్యార్థినులు కామెర్ల సమస్యతో ఇబ్బంది పడగా ఒకరు మరణించారు. మరో 150 మంది ఇతర సమస్యలతో ఆస్పత్రిపాలయ్యారు. దీనిపై హైకోర్టు ఆదేశం మేరకు విజయనగరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అందజేసిన నివేదిక ప్రకారం బావిలోని నీటిని నేరుగా నీళ్ల ట్యాంకుకు పంపించి, వాటినే విద్యార్థులు తాగారని తేలింది. 611 మంది విద్యార్థులకు 58 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయని, ఇందులో 40 దొడ్లను వ్యాధి ప్రబలిన తర్వాతే కట్టారనీ, 11 మరుగుదొడ్లకు, 2 స్నానపు గదులకు తలుపులు కూడా లేవని నివేదిక పేర్కొంది. ఈ నివేదికను పరిశీలించిన హైకోర్టు.. సిఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సంబంధిత శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన ఉండాలని నిర్దేశించింది. ఇంత వివరంగా హైకోర్టు ఆదేశించినా సర్కారు ఏ తీరున స్పందిస్తుందో చూడాలి. ఎందుకంటే హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆహారం, దుస్తులు, ఆవాసం, ఇతర మౌలిక వసతుల సమస్యలను అధిగమించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని హైకోర్టు ధర్మాసనం 2025 జులై లోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించినా ఇప్పటికీ అది అందజేయనేలేదు. ఆ విషయాన్ని గురువారంనాడు జరిగిన విచారణ సందర్భేగా ధర్మాసనమే గుర్తు చేయాల్సిరావడం సర్కారుకు అవమానకరం. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల పరిధిలో నిర్వహిస్తున్న దాదాపు నాలుగు వేల వసతిగృహాల్లోని విద్యార్థినీ విద్యార్థులను కాపాడడం సర్కారు బాధ్యతేనన్న విషయాన్ని మనసా వాచా కర్మణే సర్కారు పాటిస్తుందని ఆశించ వచ్చునా!

## దర్యాప్తు సంస్థలకు గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** నేరాల దర్యాప్తును పూర్తి చేయడానికి న్యాయస్థానాలు కాల పరిమితులను విధించడం అనేది అన్ని సందరాల్లో జరగదని, అది అసాధారణ పరిస్థితుల్లో ఇచ్చే మినహాయింపు మాత్రమేనని పేర్కొంది. అయితే గడువు అనేది అది ప్రతి కేసులో అనుసరించాల్సిన నియమం కాదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వుపై విచారణ సందర్భేగా జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె. సింగ్ లతో కూడిన ధర్మాసనం ఈ కీలక చేసింది. నకిలీ పత్రాలతో ఆయుధ లైసెన్సు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక కేసులో యూపీ పోలీసులు 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, అంతవరకు నిందితులపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దర్యాప్తు సంస్థలకు గడువు విధించడం అనేది కోర్టులు విచారణ ముందుగానే చేసే పని కాదని, దర్యాప్తులో విపరీతమైన ఆలస్యం జరిగి బాధితులకు లేదా నిందితులకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాత్రమే స్పందించి ఇలాంటి ఆదేశాలు ఇస్తాయని కోర్టు పేర్కొంది. కోర్టుల జోక్యంపై కూడా ధర్మాసనం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. దర్యాప్తులో జరిగే ఆలస్యం వల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని భావించినప్పుడు మాత్రమే కోర్టులు జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాత తీర్పులను ఉటంకిస్తూ, దర్యాప్తు గడువుపై ఆంక్షలు విధించడం ఎప్పుడూ అరుదుగానే ఉండాలని కోర్టు అభిప్రాయపడింది. అంతేకాకుండా, దర్యాప్తు ప్రారంభంలోనే కాలపరిమితులు విధించడం కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, దర్యాప్తు సంస్థలకు విచారణ ప్రారంభంలోనే గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. దర్యాప్తు అనేది సంక్లిష్టమైన ప్రక్రియ అని, దానికి ముందే గడువు విధించడం వల్ల విచారణ నిష్పక్షపాతంగా జరగకపోవచ్చని కూడా ధర్మాసనం పేర్కొంది. దర్యాప్తులో అనవసర ఆలస్యం, నిలకడలేని పరిస్థితి, న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే కోర్టుల జోక్యం సమంజసమని తెలిపింది. అందుకే కాలపరిమితులు విధించడం అనేది మినహాయింపు మాత్రమే తప్పితే అది నియమం కాదని వ్యాఖ్యానించింది. దర్యాప్తు ప్రారంభంలోనే కోర్టులు గడువు వల్ల వల్ల ఆయా సంస్థల సంస్థల స్వతంత్రత దెబ్బతింటుందని అభిప్రాయపడింది. దర్యాప్తును నిరంతరం కొనసాగించడానికి రాజ్యాంగం అనుమతించదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 21 ప్రకారం, వేగవంతమైన విచారణతో పాటు 'సకాలంలో దర్యాప్తు' కూడా ఒక ప్రాథమిక హక్కుగా పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు జరిగే వివరణలేని జాప్యం అనేది వ్యక్తిగత స్వేచ్ఛకు విఘాతమే అని కోర్టు అభిప్రాయపడింది. దర్యాప్తులోని ఆచరణాత్మక ఇబ్బందులను గౌరవిస్తూనే జాప్యం వల్ల న్యాయ ప్రక్రియకు ముప్పు వాటిల్లుతున్నప్పుడు న్యాయస్థానాలు కచ్చితంగా జోక్యం చేసుకోవాలని చెప్పింది. అలాగే, అలహాబాద్ హైకోర్టు నిందితులకు కఠిన చర్యల నుంచి రక్షణ కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. నిందితులకు కేవలం మరో రెండు వారాల పాటు మాత్రమే రక్షణ ఉంటుందని, ఆ తర్వాత చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకోవచ్చని సూచించింది. దర్యాప్తు అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని చెప్పింది. అందుకే దర్యాప్తు సంస్థలకు కొంత వెసులుబాటు అవసరమని కోర్టు అభిప్రాయపడింది. అయితే ఈ వెసులుబాటు అనేది జాప్యానికి సాకుగా మారకూడదని కూడా సూచించింది.

## కొనసాగుతున్న మరో ఎన్ కౌంటర్... 12 మంది మావోయిస్టుల మృతి




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారం అందడంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఈ క్రమంలో ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో అటవీ ప్రాంతంలో దాగి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భద్రతా బలగాలు కూడా వెంటనే ప్రతిస్పందించడంతో రెండు వైపులా ఎదురుకాల్పులు జరిగాయి. ల్పులు ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనా స్థలిలో 3 ఏకే-47 రైఫిళ్లతో పాటు, పలు ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే, ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశముందని భావిస్తున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. జవాన్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎన్‌కౌంటర్ జరిగిన కచ్చితమైన ప్రదేశాన్ని అధికారులు ప్రస్తుతం బయటకు వెల్లడించలేదు. పూర్తి వివరాలు గాలింపు చర్యలు ముగిసిన తర్వాత వెల్లడించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి.

## ఢిల్లీలో క్షీణించిన గాలి నాణ్యతలు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశ రాజధానిలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఈరోజు ఉదయం 9 గంటల సమయానికి 240 వద్ద ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయి. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో శనివారం కనీస ఉష్ణోగ్రతలు 8.1 నమోదయ్యాయి. ఇది సీజన్ సగటు కంటే 1.2 డిగ్రీలు ఎక్కువ అని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఢిల్లీలోని పాలెం 7.9 డిగ్రీలు, లోధి రోడ్డు 8 డిగ్రీలు, రిడ్జ్ 9 డిడ్రీలు, అయాన్ నగర్ 6.9 డిగ్రీలు మేర కనీస ఉషో?గ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## రెండోదశ పూలింగుకు ఏర్పాట్లు



**అమరావతి, పతాకం న్యూస్** రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించనున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం, ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి.

(మొదటిపేజీ తరువాయి)

## దర్శించుకున్న పవన్

కూర్చునేలా ఆధునిక మండపం నిర్మించనున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీటీడీ ఛైర్మన్ సహకారంతో ఈ పనులు సాధ్యమయ్యాయని ఆయన వివరించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి పర్యవేక్షణలో, ఆలయ ప్రాశస్త్యం దెబ్బతినకుండా ఆగమశాస్త్ర నియమాల ప్రకారం ఈ నిర్మాణాలను చేపట్టనున్నారు. గతంలో తన ప్రచార వాహనం 'వారాహి'కి కూడా పవన్ కల్యాణ్ ఇక్కడే ప్రత్యేక పూజలు చేయించిన విషయం తెలిసిందే. ఏపీ ప్రభుత్వ సహకారంతో తెలంగాణలోని ఆలయాన్ని అభివృద్ధి చేయడం, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆధ్యాత్మిక వారధిని నిర్మించడం లాంటిదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆలయ సందర్శన అనంతరం పవన్, తెలంగాణ జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.

## 7న సీడ్ యాక్సెస్ రోడ్డు కోసం భూసేకరణ : మంత్రి నారాయణ

7 వ తేదీన భూ సేకరణ ప్రకటన వెలువడుతుంది' అని ఆయన అన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి రోడ్డుకు కలిపేలా నిర్మాణం జరగాల్సి ఉందని, దీనికోసం భూ సేకరణకు వెళుతున్నామని చెప్పారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం దొండపాడు నుంచి వెంకటపాలెంలోని మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం వరకు సుమారు 14 కిలోమీటర్ల మేర జరిగింది. అక్కడ నుంచి ప్రకాశం బ్యారేజి వరకు నిర్మాణం జరగాల్చి ఉంది. ఉండవల్లి, పెనుమాక రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకరించక పోవడంతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భూసేకరణకు సిద్ధమవుతోంది. రాజధాని విస్తరణ పేరుతో ప్రభుత్వం చేపడుతున్న మలి విడత 'భూ సమీకరణ' ప్రక్రియ కూడా 7 వ తేదీనే ప్రారంభం కానుండడం గమనార్హం.

## రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి: సీపీఎం

దూరంలో షాపులు నిర్వాహన జరిగేదని ప్రస్తుతం నిబంధనలకు పాతరవేసి లాభాలకు అర్జించి ఇష్టాను సారంగా వ్యహరిస్తున్నారని తెలిపారు,గ్రామాల్లో అయితే తెల్లవారుజాము నుంచే మద్యం బెల్ట్ షాపులు తెరిసి ఉంచుతున్నారని,బెల్ట్ షాపులు వద్ద పదుల సంఖ్యలో మందు బాబులు బార్లు తీరుతున్నారని.ఎంతో మంది పేద కుటుంబాలు వీటి ప్రభావంతో రోడ్డున పడుతున్నారని ఇందులో బాగంగానే నూతన సంవత్సరం సందర్భేగా దేవరాపల్లిలో మద్యం సేవించి ముగ్గురు చనిపోయారని తెలిపారు. గ్రామాల్లో మద్యం వ్యాపారం వలన గ్రామాల్లో నిత్యం తగాదాలు, గోడవలు పెరిగి పోతున్నాయి. దీన్ని నివారించవలసిన అధికారులు చర్యలు తీసుకొకుండా మామ్ముళ్ళ మత్తులో నిద్రపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అక్రమ బెల్టుషాపులపై చర్యలు తేవాలని లైసెన్సులు లెని దాబాల్లోను గుడి బడి ఆర్టీసీ కాంప్లెక్స్ మహిళలు మైనర్ బాలికలు ఎక్కవ తిరుగుతున్న ప్రాంతాల్లోను మద్యం దుఖానాలను అరికట్టాలని చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వ బాధ్యత వహించి వెంటనే 25 ఎక్స్ గ్రేషియా చేల్లించి ఆదుకోవాలని,వెంకన్న డిమాండ్ చేసారు.

# రూ.22 లక్షలతో కందులగాది గ్రామంలో జల జీవన్ మిషన్ స్కీమ్ ప్రారంభం



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి పంచాయతీ కందుల గాది గ్రామంలో గత ప్రభుత్వంలో జల జీవన్ మిషన్ స్కీమ్ ద్వారా మంచి నీటి సరఫరాకు 22 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. మంజూరు అయిన 10 కె ఎల్ మరియు 20 కె ఎల్ పనులను శనివారం స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, వార్డ్ మెంబర్ చిట్టిబాబు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మోహన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్, సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, బూసరి కృష్ణ, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు లక్కోజు నాగభూషణం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైయస్సార్ సిపి నాయకులు వేములపూడి పరమేష్, నీలేసు వద్దే రమణ, ముత్తా శ్రీను ఎస్.కె రెహ్మాన్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మంచినీటి కొరకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, స్థానిక సర్పంచ్ దృష్టికి తేగా సర్పంచ్ దురియా పుష్పలత ట్యాంక్ నిర్మాణం, మంచి నీటి సరఫరా కోరుకోగా ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో మాట్లాడి శనివారం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇన్నేళ్ల మా ఆశ, కల తీర్చినందుకు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు కందులగాది గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు .

## విద్యుత్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** కష్టజీవుల బతుకులను ఛిద్రం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాల పరంపరలో భాగంగా ముందుకొచ్చిన విద్యుత్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, లేకుంటే యుద్ధమేనని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు క్షేత్ర స్థాయి ఉద్యమానికి కార్మికవర్గం సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్త విద్యుత్ సవరణ బిల్లు కార్పొరేట్ విద్యుత్ కంపెనీల ప్రయోజనాల కోసం తెచ్చిందే తప్ప మరొకటి కాదన్నారు. ఇప్పటికే లేబర్ కోడ్‌లు, ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసి కార్మిక హక్కులపైన, పేదల ఉపాధిపైన దాడి చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పుడీ విద్యుత్ చట్ట సవరణ బిల్లును తీసుకొచ్చి ప్రజలపై మరింత భారాన్ని మోపుతోందని అన్నారు. ఈ ప్రజాకంటక విధానాలకు వ్యతిరేకంగా త్వరలో క్షేత్రస్థాయి ఉద్యమాన్ని చేపడతామని ఆయన ఉదౌటించారు. మహాసభ మూడవ రోజు ఏర్పాటు చేసిన మీడియా గోష్టిలో సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిహెచ్ నర్సింగరావుతో కలిసి ఆయన మాట్లాడుతూ 'బిజెపి హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ కునారిల్లు తోందని, అసమానతలు పెరిగిపోయా యని అన్నారు. లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక హక్కులపై దాడి చేస్తూ ఉపాధి అవకాశాలను దెబ్బతీసే పరిస్థితుల్లో సమరశీల పోరాటాలు చేయాలని తపన్ సేన్ పేర్కొన్నారు. దేశ రక్షణ, ప్రజల జీవనం మెరుగు కోసం ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెతో శంఖారావం పూరించబోతున్నామన్నారు. విశాఖలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభల్లో వీటన్నిటిపై రాష్ట్రాల వారీగా ఎలా పోరాడాలో స్థానిక అనుభవాలను ప్రతినిధులు ఇప్పటికే చర్చల సందర్భంగా తెలిపారు. బిజెపి విధానాలతో సామాన్య ప్రజల ఆదాయాలు పడిపోతూ ఉపాధి తగ్గిపోతుంటే మరోవైపు దేశ ప్రజలను కుల, మతాల వారీగా విభజించే 'నేరపూరిత విద్వేషాల'ను పెంచుతోందని, ఇలాంటి ఆటలు సిఐటియు సాగనివ్వదని చెప్పారు. లేబర్ కోడ్‌లను రద్దుచేసి పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలని సిటు డిమాండ్ చేస్తోందన్నారు.

## పాడేరులోని మెయిన్ రోడ్ల
# విస్తరణకు రంగం సిద్ధం



**పాడేరు, పతాకం న్యూస్:** జిల్లా కేంద్రంలోని మెయిన్ రోడ్ల విస్తరణ రోడ్ల, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని 2016లోనే ప్రతిపాదించారు. అందుకు గానూ 2018లోనే రూ.47 కోట్లు మంజూరు చేశారు. కాని 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను రద్దు చేసింది. తర్వాత 2023లో వైసీపీ ప్రభుత్వం సైతం రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు చేసి విఫలమైంది. ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ మెయిన్‌రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ప్రస్తుతం రాజమండ్రి నుంచి విజయనగరం వరకు 516ఈ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. దీంతో పాడేరు నుంచి జి.మాడుగుల మీదుగా చింతపల్లి వైపు ఉన్న మెయిన్‌రోడ్డు విస్తరణ పనులను నేషనల్ హైవే అథారిటీకే అప్పగించారు. ఇప్పటికే రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాల ఎంపిక, ఆక్రమణలు గుర్తింపు పూర్తి చేశారు. ఆక్రమణల తొలగింపులో నష్టపోతున్న వారికి నష్టపరిహారాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈక్రమంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న ఆక్రమణలను మరో వారం రోజుల్లో తొలగించాలని, తాజాగా హైవే అథారిటీ అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. సంక్రాంతి పండుగ ముగిసిన తర్వాత నుంచి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని నిర?యించారు. అలాగే అంబేడ్కర్ సెంటర్ నుంచి అరకులోయ వైపు, విశాఖపట్నం వైపు ఉన్న రోడ్ల విస్తరణకు సైతం సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా గతంలోనే ఆ రెండు రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను రెవెన్యూ, రోడ్ల, భవనాల శాఖాధికారులు తొలగించారు. పాడేరు మెయిన్‌రోడ్ల విస్తరణలో భాగంగా స్థానిక అంబేడ్కర్ కూడలి సెంటర్ పాయింట్‌గా అటు అరకులోయ వెళ్లే మార్గం, ఇటు విశాఖపట్నం వెళ్లే రోడ్డు, మరోవైపు చింతపల్లి వెళ్లే రహదారి ఉంది. అంబేడ్కర్ సెంటర్ నుంచి మూడు మార్గాల్లోని మెయిన్ రోడ్డును రెండు కిలోమీటర్ల దూరం వరకు విస్తరించాలని అధికారులు నిర?యించారు. అలాగే ప్రస్తుతం పాడేరు నుంచి చింతపల్లి వెళ్లే రోడ్డు 21 అడుగులు, అరకులోయ, విశాఖపట్నం వెళ్లే రోడ్లు 30 అడుగులు చొప్పున వెడల్పున్నాయి. దీంతో మూడు రోడ్లను 54 అడుగులుగా విస్తరించాలని, దానిలో ఇరువైపులా ఆరేసి అడుగుల చొప్పున నడకదారి, మధ్యలో 42 అడుగుల తారురోడ్డు వేయాలని అధికారులు భావిస్తున్నారు. దీంతో ప్రస్తుతం ఉన్న రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా 35 అడుగుల చొప్పున స్థల సేకరణ ప్రక్రియ చేపట్టారు. పాడేరు మెయిన్‌రోడ్ల విస్తరణతోనే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టగలమని అధికారులు భావిస్తున్నారు. ఇన్నాళ్లు రెవెన్యూ డివిజన్ కేంద్రం, ఐటీడీఏ ప్రధాన కేంద్రంగా ఉన్న పాడేరు 2022 ఏప్రిల్ నుంచి జిల్లా కేంద్రం కావడంతో వాహనాల రద్దీ పెరిగింది. అలాగే విశాఖపట్నం నుంచి ఒడిశా రాష్ట్రానికి రాకపోకలు సాగించాలంటే పాడేరు మీదుగా వెళ్లాలి. ఈ క్రమంలో పాడేరు పట్టణంలోని ప్రస్తుతం ఉన్న రోడ్లు ఇరుకుగా ఉండడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈక్రమంలో జిల్లా కేంద్రంలోని మెయిన్ రోడ్లను విస్తరించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది.

## రికార్డుస్థాయిలో బెల్లం లావాదేవీలు



**అనకాపల్లి, పతాకం న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ మార్కెట్‌యార్డులో ప్రస్తుత సీజన్‌లో శుక్రవారం రికార్డుస్థాయిలో బెల్లం లావాదేవీలు జరిగాయి. వివిధ గ్రామాల నుంచి రైతులు 11,556 బెల్లం దిమ్మలు తీసుకొచ్చి విక్రయించారు. ఇప్పటి వరకు రోజూ ఆరు వేల లోపే బెల్లం దిమ్మలు వస్తున్నాయి. అయితే నూతన సంవత్సరం సందర్భంగా మార్కెట్‌కు సెలవు కావడంతో ఎక్కువ మంది రైతులు బెల్లం దిమ్మలు తీసుకువచ్చారు. ప్రస్తుత సీజన్‌లో డిసెంబరు ఒకటో తేదీన 7,049 బెల్లం దిమ్మలు యార్డుకు వచ్చాయి. డిసెంబరు చివరి వరకు ఇదే అత్యధికం. శుక్రవారం ఏకంగా నాలుగున్నర వేల దిమ్మలు అధికంగా వచ్చాయి. ఒకటో రకం బెల్లం వంద కిలోలు రూ.4,250లు, రెండో రకం రూ.3,700లు, మూడో రకం రూ.3,300 ధర పలికాయి. గత నెల రోజుల్లో పెద్ద ధరల్లో పెద్దగా మార్పు లేదని మార్కెట్ యార్డు వర్తకులు తెలిపారు. సంక్రాంతి పండుగ దగ్గర పడుతున్నప్పటికీ బెల్లం ధరలు ఆశాజనకంగా లేవంటూ రైతులు నిరుత్సాహంగా వున్నారు. కాగా మార్కెట్ యార్డుకు వచ్చే బెల్లం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు ఒడిశా, ఝార?ండ్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నట్టు వర్తకులు చెబుతున్నారు.

## వాసవ్య మహిళ మండలి ఆధ్వర్యంలో సోలార్ పీవీ ట్రైనర్స్ కు సర్టిఫికెట్‌లు మరియు సైకిళ్ళు పంపిణీ



**చింతపల్లి, పతాకం న్యూస్:** చింతపల్లి మండలం వాసవ్య మహిళ మండలి ఆధ్వర్యంలో సోలార్ పీవీ ట్రైనర్స్ సర్టిఫికెట్‌లు మరియు సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ టి సునీత రాణి మాట్లాడుతూ సోలార్ నేపుణ్యం పై ట్రైనింగ్ పూర్తి చేసుకొన్న 70 మందికి సర్టిఫికెట్స్ మరియు సోలార్ పివి ట్రైనింగ్ కిట్స్ అందజేశారు. జడ్పీ హై స్కూల్ కొత్తపాలెం 29మంది కిషోర్ బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పరిధిలో డ్రాప్ ఔట్స్ ఉన్న ప్రతి కిషోర్ బాలికలకు పరివర్తన లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కొత్తపాలేం ఉపాధ్యాయులు, విద్యార్థులు, 70 మంది సోలార్ టెక్నీషియన్ గా ట్రైనింగ్ తీసుకొన్న వారు మరియు వాసవ్య మహిళ మండలి టీమ్ హాజరయ్యారు.

## చలికి వణుకుతున్న గిరిజనులు



**అరకు, పతాకం న్యూస్:** మన్యంలో ఉదయం పొగమంచు దట్టంగా కమ్మేసింది. శీతాకాల వాతావరణం నెలకొనడంతో గతకొన్ని రోజులుగా పొగమంచు దట్టంగానే కురుస్తున్నది. జిల్లా కేంద్రం పాడేరులో తెల్లవారుజాము నుంచి ఉదయం తొమ్మిది గంటల దట్టంగా పొగమంచు కమ్మేయడంతో వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. చలికి ఏజెన్సీ వాసులు గజగజ వణుకుతూ ఉన్ని దుస్తులు ధరిస్తూ చలి నుంచి ఉపశమనం పొందుతున్నారు. అయితే తాజా వాతావరణం పర్యాటకులకు కనువిందు చేసేలా ఆహ్లాదకరంగా ఉంది. మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. ముంచంగిపుట్టులో 8.2డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. పెదబయలులో 9.0, జి.మాడుగులలో 9.8, హుకుంపేటలో 12.8, అరకులోయలో 13.1, పాడేరులో 13.2, చింతపల్లిలో 14.1, కొయ్యూరులో 16.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## వెంకన్న గుడిలో వైభవంగా దీపపాశురం



**పరవాడ, పతకం న్యూస్:** పరవాడ మండలం, ఈ.బోనంగి, పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీ భూ సమేత అభయ వేంకటేశ్వర స్వామి వారి ఆల యంలో శనివారం ధనుర్మాస వ్రతంలో భాగంగా "కుత్తు విల క్కరియ" అనగా దీపాలతో హారతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ హరిక ృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకించి అర్చనలు చేసి, దీప పాశురం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, దీపారాధన చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. దాతల సహకారంతో ప్రసాద వితరణ చేసి, ఏర్పాట్లను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## అడ్డతీగల కేంద్రంగా ప్రత్యేక డివిజన్ చేయాలి



**అడ్డతీగల, పతాకం న్యూస్:** పరిపాలన సుల భంగా కొనసాగటానికి ప్రజా సమస్యలు వేగంగా పరిష్కారం జరగటానికి వీలుగా ఉండేందుకు ఆదివాసీల కొరకు అడ్డతీగల, వై రామవరం, రాజవొమ్మంగి మండలాలను కలుపుకుని అడ్డతీగల కేంద్రంగా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని "ఆదివాసీ సంక్షేమ పరిషత్ "(274/16) పోలవరం జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు డిమాండ్ చేశారు . అడ్డతీగల డివిజన్ కి ఒక ఐటిడిఏ, ఒక సబ్ కలెక్టర్ కార్యాలయం, ఒక ఎస్‌డిసి కార్యాలయం కూడా ఏర్పాటు చేయాలని తద్వారా ఏజెన్సీ చట్టాలు సక్రమంగా అమలుకు అవకాశం ఉంటుందని అధికారులు, ప్రజాప్రతినిధులు దీన్ని ద ృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ఆదివాసీ సంక్షేమ పరిషత్ (274/16) జిల్లా కమిటీ తరపున అడ్డతీగల డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.

## కాశీపట్నంలో జానప్పరెడ్డి లక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామసభలో పట్టాల పంపిణీ




**అనంతగిరి, పతాకం న్యూస్:** అనంతగిరి మండలం కాశీ పట్నం పంచాయతీ పరిధికి చెం దిన పందిరి మామిడి వలస, కాటిమా మిడివలస, మర్రిమాని వలస గ్రామాలకు చెందిన రైతులకు కాశీపట్నం సచివాల యంలో సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. పందిరిమామిడివలస రైతులకు21 టి పట్టాదారు పాసుపుస్తకాలు, కాటిమని వలస రైతులకు14, మర్రిమాని వలస రైతులకు12 మొత్తం పాస్ పుస్తకాలు కలిపి 47 పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సారవాణి పాలెం పేసా కమిటీ క్లస్టర్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి గేదెల అంగరయ్య, కాకర సింగులు ( పెస కార్యదర్శి), మూతిబోయిన సన్యాసిరావు ఎంపీటీసీ, కో ఆప్షన్ సభ్యులు షేక్ మదీనా, అనంతగిరి ఆర్ ఐ జగ్గయ్యమ్మ, కాశీపట్నం పంచాయతీ వీఆర్వో ఎల్ బి. అనిల్, సర్వేయర్ అశోక్ వార్డ్ మెంబర్ తామర రాంబాబు టిడిపి నాయకులు దొండపర్తి పుష్పానందం మరియు కాశీపట్నం సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు ఆ మూడు గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు తామర పెల్లి సూర్యనారాయణ, రాకోటి సింగప్ప, కొర్తారి గంగులు మరియు ఆ మూడు గ్రామాలకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాల లబ్ధిదారులు, కె. సింగులు, సారవాణి పాలెం, పీసా కమిటీ( పాస్టర్ ) కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు
# చలి కోట్లు లేక అవస్థలు



**కోటబొమ్మాళి, పతాకం న్యూస్:** కోటబొమ్మాళిలో ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు విధి నిర్వహణ సమయంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో అగచాట్లకు గురవుతున్నారు. ప్రధానంగా ప్రస్తుతం శీతాకాలానికి అనుగుణంగా కోట్లు లేకపోవడంతో చలిగాలులకు వణి కిపోతూ విధులు నిర్వహిస్తున్నారు. కొద్దిరోజులుగా జిల్లా వ్యాప్తంగా రాత్రి పూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్న విషయం విదితమే. ఇక్క డ పారిశుధ్య కార్మికులు మాత్రం కోడి కూయకముందే ఎముకల కొరికే చలిలో విధులునిర్వహిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని కోటబొమ్మాళితో పాటు బంజీరుపేట, మంచాలపేట, సీతన్నపేట, ఉప్పరపేటలో 14 వార్డు ల్లో వారికి కేటాయించిన ప్రదేశాలకు చేరుకొని చెత్తను తొలగించి శుభ్రంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రధానంగా పంచాయతీలో 30 వేల మంది జనాభాకు 20 మంది పారిశుధ్య కార్మికులు మాత్రమే విధులు నిర్వహిస్తు న్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికులు సరిపోకపోవడంతో తెల్లవారుజామునే విధుల్లోకి రావల్సివస్తోందని వారంతా వాపోతున్నారు. అప్రాన్ దుస్తులు, రెయిన్‌కోట్లు, బూట్లు, మాస్కులు పంపిణీ చేయకపోవడంతో కార్మికులు వణుకుతునే చెత్తను ఊడ్చుతున్నారు.తమ కష్టాలను ఎవరూ పట్టించుకోవడం లేదని కార్మికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వంశధార పరీవాహకంలో రబీ వరి సాగు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** నందిగాం మండలంలో వంశధార పరివాహక ప్రాంతం దిగువున రబీలో వరిసాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. వంశ ధారప్రధాన ఎడమ కాలువ పరిధిలో ఏటా ఖరీఫ్ అనంతరం ఇక్కడ వరి సాగు చేస్తున్న విషయం విదితమే. గతఏడాది అక్టోబరు, నవంబరులో కురిసిన వర్షాలకు వంశ ధార ఆధారిత చెరువుల్లో నీరుచేరింది. దీనికితోడు గొట్టాబ్యారేజీ, వంశధార రిజర్వాయర్‌లో ఆశించిన నీటి నిల్వలుఉన్నాయి. దీంతో రబీలో వరి పంటకు నీటి సమస్యకు డోకా ఉండదని భావించి సాగుకు ముందుకొస్తున్నారు.నందిగాం, పెం టూరు, నరేంద్రపురం,పెద్దతామరాపల్లి, గొల్లూరు, నర్సిపురం, దేవళభద్ర, జల్ల పల్లి, దిమిలాడ తదితర గ్రామాల్లో నాట్లు వేసేందుకు పంట పొలాలను దమ్ము చేసే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో ఆయా గ్రామాల్లో నారుమళ్లకు ఎరువు చల్లే పని, ఆకుతీతలు, ఉబాలుపనులు చేస్తున్నారు. రబీలో వరితోపాటు వేరుశన గ, పొద్దుతిరుగుడు, నువ్వు తదితర ఆరుతడి పంటలను శివరాంబపురం, వల్ల భరాయుడుపేట, దేవాడ తదితర గ్రామాల్లో సాగుచేస్తున్నారు

# గృహ నిర్మాణాలకు 50,460మంది ముందుకొచ్చారు!

**చిత్తూరు, పతాకం న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన గృహాల కోసం జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ చేపట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వే సోమవారంతో ముగిసింది. పీడీ, డీఈలు, ఏఈలు, క్షేత్రస్థాయి సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది డోర్‌టు డోర్ సర్వే చేపట్టారు దీంతో పీఎం ఆవాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లోని 50,460మంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. ఇందులో 42,142 మంది సొంత స్థలాల్లో గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రాగా, 8336మంది తమకు స్థలాలు ఇస్తే ఇండ్లు కట్టుకుంటామని సర్వేలో చెప్పినట్లు హౌసింగ్ పీడీ సుబ్రమణ్యం తెలిపారు.వీరిని లబ్ధిదారులుగా గుర్తిస్తూ ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేశామన్నారు. ఈ సమాచారాన్ని కలెక్టర్ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి నివేదించామన్నారు. గృహ నిర్మాణాలకు అత్యధికంగా వి.కోట మండలంలో 5,130మంది,అత్యల్పంగా పాలసముద్రంలో 543మంది ముందుకొచ్చారు.కుప్పంలో 4282మంది, రామకుప్పంలో 3867మంది, శాంతిపురంలో 3283మంది, పెద్దపంజాణిలో 3258మంది, గంగవరంలో 2767మంది, బైరెడ్డిపల్లెలో 2558మంది, గుడుపల్లెలో 2225మంది, బంగారుపాళ్యంలో 1855మంది, జీడీ నెల్లూరులో 1695మంది, పలమనేరులో 1678మంది, సోమలలో 1331మంది, పులిచెర్లలో 1108మంది, పుంగనూరులో 1089మంది, ఎస్‌ఆర్‌పురంలో 1067మంది, రొంపిచెర్లలో 1041మంది, పెనుమూరులో 1007మంది, చౌడేపల్లెలో 966మంది, సదుంలో 950మంది, తవణంపల్లెలో 947మంది, నగరిలో 923మంది, గుడిపాలలో 915మంది, ఐరాలలో 857మంది, వెదురుకుప్పంలో 852మంది, కార్వేటినగరంలో 766మంది, యాదమరిలో 726మంది, చిత్తూరులో 713మంది, నింద్రలో 706మంది, విజయపురంలో 702మంది, పూతలపట్టులో 650 మంది లబ్ధిదారులను గుర్తించారు. పీఎం ఆవాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో గృహాలు నిర్మించుకునే వారికి కేంద్ర ప్రభుత్వం తరపున రూ.1.20 లక్షలు, ఉపాధి హామీ నిధుల నుంచి రూ.27 వేలు, స్వచ్ఛభారత్ నిధుల నుంచి రూ.12 వేల చొప్పున మొత్తం రూ.1.59 లక్షలు అందనున్నాయి.రాష్ట్రప్రభుత్వ వాటా ఇంకా నిర్ధారణ కాలేదు.మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యుమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు.

# జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన అభినందనలు



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ఈ నెల 6వ తేదీ నుంచి పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ జట్టుకు జనసేన పార్టీ హర్యానాలో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ శనివారం అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన 36 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని ఉత్తమ ప్రతిభతో పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొంటున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలపై సమానమైన ద ృష్టి అవసరమని, క్రీడలు ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. లక్ష్యసాధనకు క ృషి చేస్తే తప్పకుండా విజయం సాధిస్తారని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్ కొండబాబు పాల్గొన్నారు.

# పేదలకు వరం 'సీఎం సహాయ నిధి'



**కోటబొమ్మాళి, పతాకం న్యూస్:** ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరమని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవనంలో టెక్కలి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 31మంది బాధితులకు రూ.17,22,027 విలువైన చెక్కులను అందజేశారు. ని యోజకవర్గంతో ఇప్పటి వరకు 254 దరఖాస్తులు రాగా ముఖ్యమంత్రి చంద్ర బాబు సహకారంతో 218 మందికి రూ.2,39,71,485 విలువైన చెక్కులు మంజూ రు చేయించానని మంత్రి వివరించారు. మరో 12 దరఖాస్తులు పది రోజుల్లో సిద్ధమవుతాయని, ఇటీవల పంపిన మరికొన్ని దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. టెక్కలి ఆర్డీవో క ృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజ రాపు హరివరప్రసాద్. నాయకులు బోయిన రమేష్ పాల్గొన్నారు.

# క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయండి



**పార్వతీపురం, పతాకం న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని అభివ ృద్ధి చేయా లని మున్సిపల్ కమిషనర్ పావనిని మార్నింగ్ స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పి.సత్యనారాయణతో పాటు సభ్యులు కోరారు. పట్టణం లోని కళాశాల క్రీడా మైదానాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మార్నింగ్ స్టార్ వాకర్స్ క్లబ్ సభ్యులు ఆమెతో మాట్లాడారు. వందేళ్ల చరిత్ర కలిగిన క్రీడా మైదానం వల్ల ఎంతో మంది క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి రాణించారన్నారు. అలాంటి మైదానం నేడు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. క్రీడా మైదానం అభి వ ృద్ధిపై ద ృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.

# సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే



**గాజువాక. పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం 71వ వార్డు శ్రీనగర్ ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ మహిళా ఉపాధ్యాయురాలు వి.మాధవి ని ఘనంగా సన్మానించారు. స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు ,పెన్సిల్స్ అందజేశారు .ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలని సామాజిక సంస్కర్త, రచయిత్రి, మరియు మహిళల విద్యాభివ ృద్ధి, అంటరానితనం, పిత ృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో బాలికల కోసం మొదటి పాఠశాల ప్రారంభించి, స్త్రీల హక్కుల కోసం పోరాడారని, 'మహిళా సేవా మండల్' స్థాపించి, 'సత్యశోధక సమాజ్'లో కూడా కీలకపాత్ర పోషించారని తెలిపారు . ఆమె జీవితం నిబద్ధత, త్యాగం, సేవాభావాలకు నిదర్శనం అని అన్నారు. సమాజంలో అట్టడుగు జాతుల వారికి, ఎస్సీ , ఎస్ టి , బీసీ మైనారిటీ, వెనుకబడిన వర్గాలవారికి విద్యావకాశం కల్పించిన మహెూన్నతమైన మహిళ సావిత్రిబాయి అన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై సావిత్రీబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని సావిత్రీబాయి పూలే జయంతినీ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది జనవరి 3వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నారని పప్పు రాజారావు తెలిపారు .ఈ కార్యక్రమములో ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్. నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన రామ్మోహన్ నాయుడు కృషి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** జిల్లా రైల్వే ప్రయాణికుల చిరకాల వాంఛ నెరవేరింది. జిల్లాలోని ప్రయాణికుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని, వారి కష్టాలను తీర్చేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన క ృషి ఫలించింది. జిల్లాలో కీలకమైన తిలారు, ఇచ్ఛాపురం, బారువ రైల్వేస్టేషన్లలో మూడు ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజ్ (హాల్ట్) కల్పిస్తూ రైల్వేబోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బెర్హంపూర్ - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 18525/18526) ఇకపై తిలారులో ఆగుతుంది. అలాగే పూరి - అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12843/12844)కు ఇచ్ఛాపురంలో హాల్ట్ కల్పించారు. భువనేశ్వర్ - న్యూ విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 22819/22820) బారువ స్టేషన్‌లో ఆగుతుంది. ఈ రైళ్ల నిలుపుదల త్వరలోనే అమల్లోకి రానుందని.. ప్రయాణికుల ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని రైల్వే అధికారులు సూచించారు. జిల్లావాసుల ఇబ్బందులను గమనించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గతంలో రైల్వే సమీక్షా సమావేశాల్లోనే ఈ హాల్టుల ఆవశ్యకతను అధికారులకు స్పష్టం చేశారు. అలాగే న్యూఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రాన్ని కూడా అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వేమంత్రి వెంటనే ఉత్తర్వులు జారీ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కు రామ్మోహన్‌నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైళ్ల హాల్టింగ్ సౌకర్యం కల్పనకు క ృషి చేసిన కేంద్రమంత్రికి జిల్లావాసులు ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్జాతీయ అండర్ -16 వాలీబాల్ సారథి ( కెప్టెన్ ), ఉక్కు డిఏవి విద్యార్థి మాస్టర్ చరణ్‌కు ఘన సన్మానం



**గాజువాక, పతాకం న్యూస్:** డి ఏ వి వి ద్యార్థి మాస్టర్ చరణ్ జట్టు నాయకుడిగా అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో రెండు కాంస్య పతకాలను సాధించి నందుకు గాను డి ఏవి పాఠశాల యాజమాన్యం శని వారం ఘనంగా సత్కరిం చింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ ఎం మధుసూదన్ రావు, జిఎమ్ (ఎం ఎస్ & వెల్ఫేర్) ఆర్ ఐ ఎన్ ఎల్, గౌరవ అతిథిగా డి ప్రభాకర్ రాజు , మరియు పూర్వ విద్యార్థులు రవి, వాసు, భరద్వాజ్ లు హాజరయ్యారు. ముఖ్య అతిథి మధుసూదన్ రావు మాట్లాడుతూ మాస్టర్ చరణ్ డి ఏ వి పాఠశాలకు గర్వకారణం.ఎందరో విద్యార్థులకు స్ఫూర్తి అని కొనియాడారు. చరణ్ విజయాలకు పాఠశాల స్థాయి నుండే డి ఏవి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పునాదులు వేశారని, చరణ్ వెన్నంటే ఉండి అతని విజయాలకు కారణమైన మేనమామలను అంతేకాకుండా సాయ్ అకాడమీ ( స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ) కోచ్ సత్యనారాయణ ముఖ్య కారకులని ఆయనకు అభినందనలు తయారుచేశారు. చరణ్ విజయం దేశానికీ గర్వకారణం అని అన్నారు. గౌరవ అతిథి ప్రభాకర్ రాజు మాట్లాడుతూ డి ఏవి పాఠశాలలోని క్రీడా విభాగం చాలా చురుగ్గా పనీచేస్తుందని విద్యార్థులకు తర్ఫిదు ఇవ్వడంలో వ్యాయామ ఉపాధ్యాయుల క ృషి మరవలేనిదని అన్నారు. ఉక్కు డి ఏ వి లో మెరిసిన మరో విద్యార్థి మాస్టర్ సాయి గౌతమ్ కరాటే జుజుసు షో లో గెలుపొంది లక్ష రూపాయలు నగదు బహుమతి, పతకాన్ని పొంది ఆసియా క్రీడలకు ఎంపికైనందుకుగాను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బ ృందం అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగంధ కుమారి మాట్లాడుతూ డి ఏ వి విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించి డి ఏవి ప్రభంజనం వ్యాపింప చేయడం గర్వకారణం అన్నారు . ఈ క్రీడా సూర్తితో కొందరు విద్యార్థులు వారి నైపుణ్యాలను మెరుగుదిద్దుకోవాలని సూచించారు. చదువుతోపాటు ఆటల్లో కూడా విద్యార్థులు తమ సత్తాను సాటుతున్నారని ప్రశంసించారు. ఈనెల డిసెంబర్ 3 వ తేదీ నుంచి 12 వ తేదివరకు చైనా వేదికగా జరిగిన ఇంటర్నేషనల్ స్కూల్ ఛాంపియనషిప్ అండర్ 15 వాలీబాల్ పోటీలో ఇండియా తరుపున టీం( సారధిగా గా ) కీ ప్రాతినిధ్యం వహించి త ృతీయ స్థానం లో నిలిచి కాంస్య పతకం సాధించి జట్టు విజయం లో కీలక భూమిక వహించిన చరణ్ ను సత్కరించి అభినందించారు.

## ఆన్‌లైన్‌లోకి సింగిల్ విండోల లావాదేవీలు



**చిత్తూరు, పతాకం న్యూస్:** 'ఉమ్మడి జిల్లాలోని 75 సింగిల్‌విండోల లావాదేవీలన్నీ డేటా కేప్చర్ టూల్ (డీసీటీ) అనే సాఫ్ట్‌వేర్‌లో ఆన్‌లైన్ చేయడం జరిగింది. ఇక ప్రతిపైసాకు లెక్క పక్కాగా ఉంటుంది. అడ్డగోలు రుణాల పంపిణీ కుదరదు' అని డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి తెలిపారు. స్థానిక బ్యాంకు ప్రధాన కార్యాలయ మీటింగ్ హాలులో పునశ్చరణ తరగతుల్లో భాగంగా తిరుపతి జిల్లాకు చెందిన సింగిల్‌విండోల సీఈవోలతో సమీక్షించారు. గతంలో విండో పరిధిలో రైతులు చెల్లించిన రుణ బకాయి సొమ్ములను ఖాతాల్లో జమ చేయకుండా సొసైటీ సిబ్బంది సొంతానికి వాడుకుని.. ఎప్పుడో జమ చేయడం చేసేవారన్నారు. ఇకపై ఇలాంటివి కుదరవని చెప్పారు. ఏరోజుకారోజు బ్యాలెన్స్ నిల్వల వివరాలు ఆన్‌లైన్‌లో ఉంటాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఈ ఏడాది రూ.210 కోట్లు స్వల్పకాలిక రుణాలు, రూ.40కోట్లు దీరకాలిక రుణాలు, రూ.230 కోట్లు బంగారంపై రుణాలు, రూ.10 కోట్లు ఇతరత్రా రుణాలు సింగిల్ విండోల ద్వారా చెల్లింపులు జరిగాయన్నారు. బ్యాంకు సీఈవో శంకర్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోగా 40 శాతం ఉన్న రికవరీ శాతాన్ని 85కి, లాభాల దిశలో ఉన్న సింగిల్ విండోల సంఖ్యను 36 నుంచి 50కి పెంచాలని సూచించారు. త్వరలో చిత్తూరు, మదనపల్లె జిల్లాల పునశ్చరణ తరగతులు నిర్ణయిస్తామన్నారు.

## అర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదు




**పాడేరు, పతాకం న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో ప్రజల నుంచి స్వీకరించిన వినతుల పరిష్కారంపై అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ హితవు పలికారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో ఆమెఅధికారులను ఉద్దేశించి మాట్లాడారు. తమ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చే ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యను పక్కాగా పరిశీలించి పరిష్కారానికి క ృషి చేయాలన్నారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే అధికారులకు వినతులు సమర్పించే పరిస్థితులు కల్పించవద్దన్నారు. అర్జీదారులు సమర్పించిన వినతులు పరిష్కారానికి నోచుకోకుంటే 1100 నంబర్‌కు కాల్ చేసి సేవలు సద్వినియోగం చేసుకోవాలని తిరుమణి శ్రీపూజ పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ, డీఆర్‌వో పి.అంబేడ్కర్, ఆర్‌డీవో ఎంవీఎస్.లోకేశ్వరరావు ప్రజల నుంచి 79 వినతులను స్వీకరించారు. తన ఏకైక కుమారుడు రైవాడ జలాశయంతో ప్రమాదవశాత్తూ జారిపడి మ ృతి చెందాడని, దీంతో జీవనం సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నానని, తనకు ఉపాధి కల్పించాలని అనంతగిరి మండలం జీనబాడు గ్రామానికి చెందిన గాలి పార్వతమ్మ కోరగా, హుకుంపేట మండలం బి.బొడ్డాపుట్టులో పంచాయతీ భవనం నిర్మించాలని కె.బసవన్న, కె.సింహాచలం కోరారు. పెదబయలు మండలం తాడిపుట్టులో సోలార్ ఆధారిత లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని పి.ప్రసాద్, కె.బసవన్న కోరగా, అదే మండలంలోని తారాబు జలపాతాన్ని అభివ ృద్ధి చేసి, తారురోడ్డు నిర్మించి, తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూరిరాముడు, బాబూరావు, సత్యారావు, మంగళవారం తదితరులు కోరారు. పాడేరు, హుకుంపేట మండలాల్లోని అర్హులైన గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు, సామాజిక పెన్షన్లను మంజూరు చేయాలని ఆదివాసీ మహాసభ ప్రతినిధులు కె.ధనలక్ష్మి వినతిపత్రం సమర్పించగా, కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీ గింజర్తి గ్రామానికి ప్రాథమిక పాఠశాలను మంజూరు చేయాలని గ్రామస్థులు డి.అప్పారావు, ఎం.సత్యనారాయణ కోరారు. హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ సమిలిగూడ నుంచి పిట్టగూడ గ్రామానికి రోడ్డు నిర్మించాలని పాంగి వెంకటరావు కోరగా, పెదబయలు మండలం సీకరి పంచాయతీ బయలువీధి నుంచి సీకరి వరకు రోడ్డు నిర్మించాలని సిద్దేశ్వరరావు, ఈశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ సంస్థ పీడీ వి.మురళీ, సమగ్ర శిక్ష ఏపీసీ వీఏ.స్వామినాయుడు, డీఈవో కె.రామక ృషా?రావు, జిల్లా పరిశ్రమల శాఖాధికారి ఆర్‌వీ.రమణారావు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ పీబీవీ.పరిమిళ, భూగర్భ జలవనరుల శాక డీడీ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, రోడ్ల, భవనాల శాఖ ఈఈ బాలసుందరబాబు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ టి.కొండయ్యపడాల్ , గ్రామ సచివాలయాల నోడల్ అధికారి పీఎస్.కుమార్, డీడీవో జయరాజ్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నందు, ఈపీడీసీఎల్ ఎస్‌ఈ జి.ప్రసాద్, సీపీవో ప్రసాద్, జిల్లా ఖజానాధికారి ప్రసాద్‌బాబు, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీబాయి, జాతీయ రహదారుల డిప్యూటీ తహశీల్దార్ వి.ధర్మరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది : జస్టిస్ పి.శ్రీనరసింహ

**గుంటూరు, పతాకం న్యూస్:** తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ అన్నారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని తాను కలలో కూడా ఊహించలేదని చెప్పారు. మనిషికి పుట్టుకతోనే మాతఅబంధం, భాషాబంధం ఏర్పడతాయన్నారు. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని స ృష్టించేంత బలం భాషలో ఉంది అని తెలిపారు. మనందరం భాష వల్ల బంధువులం అని అన్నారు. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని హర్షాన్ని వ్యక్తం చేశారు. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి అని చెప్పారు. జిల్లా స్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి అని కోరారు.

# దగదర్తి విమానాశ్రయ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు

## 418.14 ఎకరాల భూసేకరణకు అనుమతి




**నెల్లూరు, పతాకం న్యూస్:** రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తెచ్చేందుకు రాజధాని అమరావతితో పాటు రోడ్లు, రైలు, వాయు మార్గాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాలోని దగదర్తి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం అభివ ృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. అదనంగా 418.14 ఎకరాల భూమి సేకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు దామావరం గ్రామం సర్వే నెం.1/1లో ఉన్న 418.14 ఎకరాల భూ సేకరణకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. భూసేకరణకు గాను ఎకరాకు 13 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర?యించింది. 54.36 కోట్ల రూపాయలను పరిహారంగా చెల్లించేందుకు ఏపీ ఎయిర్ పోర్టు డెవలప్ మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్‌కు అనుమతించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ ఎయిర్ పోర్టు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండీ, సహా నెల్లూరు కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ. క ృష్ణబాబు ఆదేశాలు జారీ చేశారు. అలానే విమానాశ్రయ నిర్మాణానికి ఏపీఏడీసీఎల్ అంతర్జాతీయ టెండర్లను పిలిచిన విషయం తెలిసిందే.

దగదర్తిలో విమానాశ్రయాన్ని నిర్మించేందుకు 2016లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. దీనికోసం సుమారు 1,300 ఎకరాలను సేకరించింది. విమానాశ్రయాన్ని నిర్మించే ప్రాంతానికి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (మోకా) నుంచి అవసరమైన ప్రాథమిక అనుమతులు పొందింది. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, హోంశాఖ అనుమతుల కోసం దరఖాస్తు చేసింది. పర్యావరణ, అటవీ అనుమతులు 2017లోనే లభించాయి.

విమానాశ్రయ నిర్మాణ పనులను టర్బో కన్సార్షియం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు గత టీడీపీ ప్రభుత్వం అప్పగించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వ వేధింపులతో ఒప్పందం నుంచి టర్బో సంస్థ తప్పుకుంది. ఈ ప్రతిపాదననే పక్కన పెట్టి ప్రకాశం జిల్లా తెట్టు దగ్గర నిర్మించేందుకు వీలుగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. కూటమి అధికారం చేపట్టిన తర్వాత మళ్లీ దగదర్తి విమానాశ్రయ నిర్మాణంలో కదలిక వచ్చింది.

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుతం 7 విమానాశ్రయాలు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం విమానాశ్రయాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్‌పోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండగా పుట్టపర్తిలో ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ ఉంది. వీటికితోడు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమవుతోంది.

రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరో 7 కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించింది. అందులో భాగంగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని-అన్నవరం, ఒంగోలులో నూతన ఎయిర్‌పోర్టులను నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు ఎయిర్‌పోర్టుల విస్తరణ, నిర్మాణం, కొత్త విమానాశ్రయాల కట్టడంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

## సముద్ర కోతకు అడ్డుకట్టగా గోడ.. నిర్మాణంలో కొత్త టెక్నాలజీ

**నరసాపురం, పతాకం న్యూస్:** ఒకప్పుడు పీఎం లంకకు సముద్రం ఏడు కిలోమీటర్ల దూరంలో ఉండేది. సముద్రం వరకు సరుగుడు, కొబ్బరి తోటలు ఉండేవి. కాలక్రమేనా గ్రామానికి అర కిలోమీటర్ దూరానికి కడలి చొచ్చుకొచ్చింది. దీంతో ఏదో ఒకరోజు తమ గ్రామం సముద్ర గర్భంలో కలిసిపోతుందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో ఈ సమస్యపై ద ృష్టిపెట్టారు. సముద్ర కోత అడ్డుకట్టకు పరిశోధనలు జరిగాయి. చెన్నై ఐఐటీ నిపుణులతో పాటు రక్షణ రంగానికి చెందిన నిపుణులు వచ్చి అధ్యయనం చేశారు. చెన్నై ఐఐటీ నిపుణుల సూచనల్ని అనుసరించి గోడ నిర్మించాలని భావిం చారు. ఇప్పటికే ఈ తరహా గోడ నిర్మాణాలు విదేశాల్లో ఉన్నాయి. దేశంలో కేరళ, ఒడిశాల్లో కొన్ని చోట్ల నిర్మించారు. అక్కడ మంచి ఫలితాలు చూశారు. ఇదే టెక్నాలజీ వినియోగించి పీఎం లంక వద్ద కూడా కోత నివారణకు బ్రేక్ వేయాలని భావించారు. తొలి విడ తగా 1000 మీటర్ల మేర గోడ నిర్మాణం చేపట్టారు. ఎక్కడ కోత ఎక్కువుగా జరుగుతుందో ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారు. భూమి అడుగు భాగం నుంచి నిర్మాణ పనులు చేపట్టారు. రాళ్లు కదలిపోకుండా ఒక ప్రత్యేక మైన తాళ్లతో కట్టి వాటిలో రాళ్లు, ఇసుకను అమర్చి ఆడుగుభాగం నుంచి వాల్ నిర్మిస్తున్నారు. సాధార ణంగా సముద్ర కోతకు అడ్డుకట్ట వేసేందుకు పెద్ద పెద్ద సిమెంట్ రాళ్లను వేస్తుంటారు. ఎక్కువుగా పోర్టుల్లో రాళ్లు వేస్తుంటారు. ఏడాది క్రితం పనులు ప్రారంభించారు. ఇది డెలైట్ ఆర్థిక సహకారంతో చేస్తున్నారు. సంస్థ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రూ.13 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో 1000 మీటర్ల మేర గోడ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఇప్పటి వరకు 650 మీటర్ల పనులు పూర్తి చేశారు. మిగిలిన 350 మీటర్ల పనుల్ని ఫిబ్రవరి



నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చెన్నై ఐఐటీ నిపుణులు ఈ పనులు పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గ్రామానికి వచ్చినప్పుడు పనుల్ని పరిశీలించారు. ప్రస్తుతం చేస్తున్న పనుల వల్ల ఏ మేరకు ఆడ్డుకట్ట పడుతుందన్న విష యాన్ని నిపుణుల్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే మరికొన్ని మీటర్లు పెంచాలని సూచించారు.

## 3వ పులుల గణన ప్రారంభం..

**నల్లమల్ల, పతాకం న్యూస్:** నల్లమలలో నేటి నుంచి మూడో విడత పులుల గణన ప్రారంభం కానుంది. ఇందుకు అవసరమైన చర్యలను అటవీ శాఖ చేపట్టింది. దేశంలో ఎన్టీసీఏ 4 ఏళ్లకు ఒకసారి పులుల గణన నిర్వహిస్తుంది. 3 విడతల్లో నిర్వహించే గణనలో ఇప్పటివరకు 2 విడతలు పూర్తి అయ్యాయి. తొలి విడతలో డిసెంబరు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు చేపట్టారు. అటవీశాఖ సిబ్బంది తొలి 3 రోజులు మాంసహార జంతువులు, మరో 3 రోజులు శాఖహార జంతువులు, అటవీ స్థితిగతులు పరిశీలించారు. అలాగే వ ృక్ష సంపద, వేట, మానవ ప్రమేయంతో అటవీ ప్రాంతానికి కలిగిన నష్టాలు, పులుల మలమూత్రాలు తదితర వాటిని సేకరించారు. వీటిని ఫోన్?లో ఎం-స్ట్రైప్స్ ఎకలాజికల్ యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేశారు. 2వ విడతలో ఎన్‌టీసీఏ శాటిలైట్ వ్యవస్థను ఉపయోగించి అడవుల స్థితిగతులు, వన్యప్రాణుల సంచారం పసిగట్టారు. పులుల గణనకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. అవి సంచరించే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఎదురెదురుగా 2 ట్రాప్ కెమెరాలు బిగిస్తారు. వీటిలో బంధించిన చిత్రాలను సేకరించి వాటి చారలను పరిశీలిస్తారు. ఒకదానికి ఉన్న చార మరొక దానికి ఉండదు. దీంతో వాటి లెక్క పక్కాగా తేలుతుంది. మార్కాపురం,ఆత్మకూరు అటవీ డివిజన్లలో శనివారం నుంచి పులుల గణన చేపట్టనున్నారు. మార్కాపురం, నంద్యాల, పల్నాడు జిల్లాల్లో విస్తరించి ఉన్న ఎన్‌ఎస్‌టీఆర్‌లో మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, ఆత్మకూరు అటవీ డివిజన్లు ఉన్నాయి. ఇందులో భాగంగా మార్కాపురం డివిజన్లోని మార్కాపురం,



దోర్నాల, కొర్రప్రోలు, గంజి వారిపల్లె, నెక్కంటి, యర్రగొండపాలెం, వీపీసౌత్ అటవీ రేంజ్లోని 44 బీట్ల పరిధిలో 703 పాయింట్లను పులులు సంచరించే ప్రదేశాలుగా గుర్తించారు. ఆయా ప్రదేశాల్లో 1,406 కెమెరాలు ఏర్పాటు చేశారు. 40 మెగా పిక్సెల్ సామర్థ్యం, సెన్సార్ సిస్టంతో రూపొందించిన ఇన్ ప్రారెడ్ కెమెరాలు బిగించారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకు కెమెరాలను ఉంచి పులుల చిత్రాలను సేకరించనున్నారు. ఆ సమాచారాన్ని ఎన్టీసీఏకు పంపిస్తారు.

# రక్త మార్పిడితో హెచ్ఐవీ ముప్పు!

## డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాలు ఇవే!

రక్తదానం ప్రాణదానంతో సమానం. ఇందుకు తక్షణమే స్పందించే మనస్తత్వం.. నిండు ప్రాణాల్ని నిలబెడుతుంది. ఒకరు చేసే రక్తదానం మూడు ప్రాణాలను కాపాడుతుంది. రోడ్డు ప్రమాదాల బాధితులు మొదలు.. శస్త్రచికిత్సలు చేయించు కునేవారి వరకు ఇలా ఎంతో మందికి రక్తం అవసరం పడుతోంది. జనాలు కూడా ఈ విషయాన్ని అర్థం చేసుకుంటూ ఉండడతో దాతల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. అయితే.. నిర్వాహకుల నిర్లక్ష్యం, ఇతర కారణాల వల్ల అనేక మంది హెచ్ఐవీ బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో రక్తదానం చేస్తే దాతకు ఎలాంటి మేలు జరుగుతుంది? రక్త మార్పిడి వల్ల హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం! మనదేశంలో ఏడాదికి దాదాపు 44 వేల మంది చిన్నారులు సికిల్?సెల్ అనీమియాతో (కొడవలి కణాలు), 15 వేల మంది పిల్లలు తీవ్రస్థాయి థలసీమియాతో జన్మిస్తున్నారని అధికారుల అంచనా. ఈ క్రమంలో తమ ఆయుర్దాయాన్ని పొడిగించు కోవాలంటే.. తరచూ రక్తమార్పిడి సేవలు పొందక తప్పదు. ఇలాంటి వారికోసం రక్తదానం ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. రక్తదానం ఎదుటి వ్యక్తుల ప్రాణాల్ని కాపాడటమే కాదు.. అది దాతల ఆరోగ్యానికీ మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు రక్తాన్ని దానం చేయడం ద్వారా శరీరంలో ఐరన్ లోడ్ తగ్గుతుందని పేర్కొంటున్నారు. గుండె జబ్బుల ముప్పుని తగ్గించడంతోపాటు బరువును నియంత్రించడంలోనూ సహాయపడుతుందని తెలియజేస్తున్నారు. రక్తదానం ద్వారా ఇతరులకు సహాయం చేయడమే కాదు, గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని అధ్యయనంలో తేలింది.

రక్తదానం చేసే ముందు దాతకు అన్నిరకాల ఆరోగ్య పరీక్షలూ చేస్తారు. రక్తపోటు, హిమోగ్లోబిన్ స్థాయిలతోపాటు మొత్తంగా ఆరోగ్య స్థితిని తనిఖీ చేస్తారు. కానీ, కొన్నిసార్లు సాంకేతిక లోపం, మానవ తప్పిందాల వల్ల హెచ్ఐవీ సోకిన వ్యక్తుల రక్తాన్ని సేకరిస్తున్నారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో సత్నాలో.. తలసీమియాతో బాధపడుతున్న ఆరుగురు చిన్నారులకు రక్త మార్పిడి కారణంగా హెచ్ఐవీ సోకింది. ఇలాంటి దారుణమైన సంఘటనలు అనేకం బయటపడ్డాయి. ఇలాంటి నిర్వహణ లోపాలు ఎంతో మందికి ప్రాణసంకటాలవుతున్నాయి.



కలుషిత రక్తం: హెచ్ఐవీ సోకిన వ్యక్తి రక్తాన్ని ఆరోగ్యవంతులైన వారికి ఎక్కించినప్పుడు, ఆ వైరస్ నేరుగా రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుందని అధ్యయనం పేర్కొంది.

విండో పీరియడ్ : ఒక వ్యక్తికి వైరస్ సోకిన కొత్తలో, వారి రక్త పరీక్షల్లో హెచ్ఐవీ వెంటనే బయటపడకపోవచ్చు. ఈ కాలాన్ని 'విండో పీరియడ్' అంటారు. ఈ సమయంలో హెచ్?ఐవీ సోకిన దాత రక్తాన్ని పరీక్షించినా నెగటివ్‌గా వచ్చే అవకాశం ఉంటుంది. కానీ వారి రక్తంలో వైరస్ ఉంటుంది. అటువంటి రక్తాన్ని ఇతరులకు ఎక్కించినప్పుడు వారికి వ్యాధి సంక్రమిస్తుంది. ప్రస్తుతం కఠినమైన స్క్రీనింగ్ ప్రోటోకాల్స్ ఉన్నప్పటికీ ప్రారంభ "విండో పీరియడ్"లో ఇన్‌స్పెక్షన్లను గుర్తించలేక పోవచ్చని ప్రచురించింది.

లోప భూయిష్ట పరీక్షలు : బ్లడ్ బ్యాంకులలో రక్తాన్ని సరిగ్గా పరీక్షించకపోవడం లేదా సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కలుషిత రక్తం సరఫరా అయ్యే అవకాశం ఉంది.

కలుషిత సూదులు : రక్తమార్పిడి సమయంలో వాడే సూదులు లేదా ఇతర పరికరాలు హెచ్ఐవీ సోకిన రక్తంతో కలుషితమై ఉంటే, వాటి ద్వారా కూడా వైరస్ వ్యాప్తి చెందుతుందని అధ్యయనం పేర్కొంది.

సరైన సమాచారం ఇవ్వకపోవడం : రక్తదాతలు తమ ఆరోగ్య సమస్యల గురించి సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల, విండో పీరియడ్‌లో ఉన్న రక్తం సేకరించబడే అవకాశం ఉంటుంది.

మానవ తప్పులు : రక్తాన్ని సేకరించేటప్పుడు, పరీక్షించేటప్పుడు లేదా ఫలితాలను నమోదు చేసేటప్పుడు జరిగే పొరపాట్ల వల్ల కూడా సోకే ప్రమాదం ఉంది.

సాంకేతిక పరిమితులు : అత్యంత అధునాతన పరీక్షలు కూడా వైరస్ శరీరంలోకి ప్రవేశించిన మొదటి కొన్ని రోజుల్లో దానిని గుర్తించలేవు.

జాతీయ సమన్వయం: రక్తం సేకరణ నుంచి పంపిణీ వరకు జాతీయ స్థాయిలో ఒకే విధానం అమల్లో ఉండాలి.

తప్పనిసరి స్క్రీనింగ్: ప్రతి రక్త యూనిట్‌నూ హెచ్ఐవీ హెపటైటిస్ హెపటైటిస్ %జ%, సిఫిలిస్ వంటి వ్యాధుల కోసం కచ్చితంగా పరీక్షించాలి.

హేతుబద్ధమైన వినియోగం : అనవసరమైన రక్తమార్పిడిని తగ్గించాలి. రోగికి రక్తం అవసరమా? కాదా? అని నిర్ధారించుకున్నాకే చికిత్స అందించాలి.

నాణ్యత ప్రమాణాలు: రక్తం సేకరణ, నిల్వ, రవాణాలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి.

రక్తదాతల సంరక్షణ : దాతల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారు క్రమం తప్పకుండా రక్తదానం చేసేలా ప్రోత్సహించాలి.

# అందంగా కనిపించాలని మీరూ ఆలోచిస్తున్నారా?

నలభైల్లోనూ ఇరవైలా కనిపించాలని, ముప్ఫైల్లోనూ టీనేజీ చర్మం కావాలని చాలా మంది మగువలు కోరుకుంటున్నారు. వృద్ధాప్యఛాయలు చుట్టుముట్టొద్దంటూ ఎంతైన ఖర్చు చేయడానికి వెనకాడట్లేదు. ఆ చికిత్సల ప్రభావం మరణానికి దారితీస్తే? యవ్వనంగా కనిపించాలనే ప్రయత్నం, ప్రాణాలని హరించే వరకూ ఎందుకు తీసుకొస్తోందో ఇప్పుడు తెలుసుకుందాం! ఒక ప్రముఖ సౌందర్య ఉత్పత్తుల సంస్థ 8 నగరాల్లో 800 మంది మహిళల మీద పరిశోధన చేస్తే, దానిలో తేలింది ఏమిటంటే? దాదాపు 90 శాతానికి పైగా దృష్టి పెట్టింది యాంటీ ఏజింగ్ మీదనే! వీరిలో ముఖ్యంగా 30-40 ఏళ్లలోపు వారు ఎక్కువగా ఉన్నారని, చాలామంది ఇంకా ముందే మొదలు పెట్టాల్సింది, ఫలితాలు ఇంకా బాగుండేవని చెబుతున్నారని అధ్యయనంలో తేలింది. తెల్లజుట్టు, ముఖమ్మీద గీతలు, చర్మం పొడిబారడం, నిర్జీవంగా కనిపించినా వృద్ధాప్యఛాయలు వచ్చేస్తున్నాయని మహిళలు కంగారు పడుతున్నారని ఇంకో అధ్యయనంలో తేలింది. వాటిని అదుపు చేయడానికి ఎంత ఖర్చుకైనా వెనకాడట్లేదని, ఈ జాబితాలో ఉన్నది ఎక్కువ శాతం మిలీనియర్సే అని పరిశోధనలు తేటతెల్లం చేస్తున్నాయి. ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాల పుణ్యమాని పాశ్చాత్య ధోరణులు పరిచయమయ్యాయి, దీంతో సన్నగా, యవ్వనంగా కనిపిస్తేనే అందం, అలాంటి వారికే విలువన్న ధోరటి అలవాటైందంటున్నారు నిపుణులు. దీనికి పోలికలూ తోడై అందంలో వెనకపడతామేమోనన్న కంగారు, అదే ఆత్మవిశ్వాసం అన్న నమ్మకం చాలా మందికి ఉంటుందని తెలిపారు. దీంతో ఫిల్లర్స్, స్కిన్ టైట్?నింగ్, స్కాల్ప్ ట్రీట్?మెంట్ల, బొటాక్స్, పీల్స్, కొరియన్ ట్రీట్?మెంట్లకు ఆదరణ పెరుగుతోందని చెబుతున్నారు. ఒకప్పుడు సమస్య ఏదైనా సంబంధిత డాక్టర్లను సంప్రదించే వాళ్లు, ప్రస్తుతం ట్రెండ్ మారిందని వివరించారు. గ్లుటాథయాన్, రెటినాల్, విటమిన్ సి ఇప్పుడు సమస్య ఏదైనా పరిష్కారం నోటిమీదే ఉంటోందని, ఈ జ్ఞానం చలవ మాత్రం సామాజిక మాధ్యమాల్లో ఇన్‌ఫ్లుయెన్సర్ల దంటున్నారు నిపుణులు. ఈ క్రీమ్ రాసుకుంటే రోజంతా నిగారింపుగా ఉంటారని, అందంగా కనిపిస్తారని చెబుతారు. కానీ, ఇదంతా తెరమీద కనిపించేది, కానీ తెర వెనక మాటేంటి? ఇలాంటి వారి మాటలు విన్నా ఓ టీనేజీ అమ్మాయి, ఇటీవల సోషల్?మీడియాలో చూసి, ఇంట్లో చెప్పకుండా ఓ ట్రీట్‌మెంట్ చేయించుకుంది. ఆ అమ్మాయిది సెన్సిటివ్ స్కిన్ కావడం వల్ల ఆమె ఉపయోగించిన కెమికల్స్?కి ముఖం కాలినట్లుగా తయారైంది. అది చూసుకుని ఆ అమ్మాయి డిప్రెషన్?కి గురయింది. బ్యూటీ ట్రీట్‌మెంట్లలోని రసాయనాలు పిగ్మెంటేషన్, ఇన్‌స్పెక్షన్లు, మచ్చలు పడటం ఇలా ఎన్నో సమస్యలకు దారితీస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఇవి పైపూతలకే పరిమితం కావడం లేదని, జెల్లీలు, ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు, సెలైన్ల రూపంలోనూ అందం కోసం ఎక్కించుకుంటున్నారని చెబుతున్నారు. ఫలితంగా అవి పడకపోతే అనారోగ్య సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, పిల్లలు కలగకపోవడం వంటివెన్నో సమస్యలు వస్తాయని, ఒకవేళ అవి వికటిస్తే మరణం తప్పదని హెచ్చరిస్తున్నారు. ప్రతి ఒక్కరి చర్మంతీరు ఒకే విధంగా ఉండదని, ఒకరికి పడినవి అందరికీ పడాలని లేదని నిపుణులు చెబుతున్నారు. పైగా సామాజిక మాధ్యమాల్లో చూపినవన్నీ నిజాలు అనుకోవడానికి లేదని తెలిపారు. మేకప్, కెమెరా, ఫిల్టర్ల మాయ ఉండొచ్చనని, కాబట్టి, ఆ వలలో పడొద్దని హెచ్చరిస్తున్నారు. ఒక్కసారి మన అమ్మల్నీ, బామ్మల్నీ గుర్తు తెచ్చుకోవాలని, వారు ముడతలు, గీతలతో అందంగా కనిపించాలేదా? వాళ్లపై మన ప్రేమ ఏమైనా తగ్గిందా? వయసు దాంతో పాటే తనదైన అందాన్ని మోసుకొస్తుందని, దాన్ని స్వీకరించాలంతే అంటున్నారు.

# కొల్లేరుకు కొత్తకళ..రూ.55 లక్షలతో పక్షుల కేంద్రం అభివృద్ధి..



పపంచ ప్రసిద్ధి గాంచిన కొల్లేరు సరస్సు విదేశీ వలస పక్షులకు ఆలవాలం. ఇప్పటివరకు ఈ పక్షుల కేంద్రం అభివృద్ధికి అరకొరగా ప్రభుత్వం నిధులే తప్ప బయట నుంచి ఏ సంస్థ వీటివైపు కన్నెత్తి చూడలేదు. ఏటా పక్షులు శీతాకాలంలో కొల్లే రుకు విడిదికి వస్తాయని తెలిసి రాష్ట్ర బ్రాంచి ఐసీఐసీఐ బ్యాంక్ కార్యాలయం రూ.50 లక్షలతో పక్షుల ఆవాస కేంద్రాలకు ఐరన్ స్టాండ్లను స్వ ఛరేదంగా తయారుచేసి అందించారు. అటవీ శాఖ అధికారులతో చర్చించి కొల్లేరులో ప్రధా నంగా ఐరన్ స్టాండ్లను కావాలని గుర్తించారు. ఎలాంటి నగదు అటవీశాఖ అధికారులకు ఇవ్వ కుండా బ్యాంక్ ద్వారానే వాటిని తయారు చేయించి కైకలూరు మండలం ఆటపాక పక్షుల కేంద్రంలో 50 స్టాండ్లు, మాధవాపురంలో 50 స్టాండ్లను స్వఛరేదంగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పక్షుల కేంద్రంలో చెట్లు తక్కువగా ఉన్నందున పక్షులు ఆవాసా కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు ఈ క ృత్రిమ ఐరన్ స్టాండ్లు ఉపయోగ పడుతున్నట్టు అటవీశాఖ అధికారులు తెలిపారు. అటవీశాఖ అధికారు లు పూర్తి సహకారం అందించి ఎక్కడెక్కడ స్టాండ్లు అవసరమో గుర్తించి ఆ స్థలాన్ని చూపించడంతో అవసరమైన ప్రాంతాల్లో స్టాండ్లను నిర్మాణం చేశారు. పర్యావరణ విద్యా కేంద్రం వద్ద సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశా రు. కరెంటు లేకపోయినా సోలార్ పై పర్యా వరణ విద్యాకేంద్రానికి పూర్తిగా ఈ సోలార్ ద్వారా పవర్ అందించే స్థాయిలో వాటి నిర్మాణాన్ని బ్యాంక్ అధికారు లు చేశారు. ఇప్పటి వరకు ఏ సంస్థ ముందుకు రాని విధంగా ఐసీఐసీఐ బ్యాంక్ అధికారులు ముందుకు రావడం పట్ల పర్యా వరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏటా కొల్లేరుకు వచ్చే వరదలతో పక్షుల కేంద్రంలోని పర్యావరణ విద్యాకేంద్రానికి వెళ్లే రహదారి గట్లు కరిగి ప్రమాదభరితంగా మారా యి. అటవీశాఖ అధికారులు గట్లను పటిష్టం చేసేందుకు రూ.ఐదు లక్షల నిధులను కేటా యించారు. సుమారు 700 మీటర్ల పొడవునా నీటి అలల తాకిడికి గట్టు కరగకుండా ఉండేం దుకు తడికలతో అడ్డుపెట్టి బయట నుంచి ట్రాక్టర్లతో బుసకతో గట్లను పటిష్టం చేయడమే గాక గట్టు పొడవునా గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేశారు. దీంతో పర్యాటకులు స్వేఛగా గట్టు వెంబడి వెళ్లేందుకు వీలు కలిగింది. పర్యావరణ విద్యాకేంద్రంలో మంచినీటి ఆర్వో సిస్టమ్‌ను ఏర్పాటుచేసి పర్యాటకులు ఉచితంగా మంచి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్న ట్టు డిప్యూటీ రేంజర్ రంజిత్‌కుమార్ తెలిపారు.

# వెనెజువెలాపై అమెరికా మిలిటరీ యాక్షన్?



**వెనెజువెలా:** వెనెజువెలాలో శనివారం తెల్లవారుజామున తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాజధాని కారకాస్‌తో పాటు పలు నగరాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. ఇది అమెరికా జరిపిన సైనిక దాడేనని వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రభుత్వం తీవ్రంగా ఆరోపించింది. దేశవ్యాప్తంగా జాతీయ అత్యవసర పరిస్థితి (నేషనల్ ఎమర్జెన్సీ) విధిస్తున్నట్లు ప్రకటించింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కారకాస్‌లో కనీసం ఏడు భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. యుద్ధ విమానాలు తక్కువ ఎత్తులో ప్రయాణించినట్లు స్థానికులు తెలిపారు. కారకాస్‌లోని లా కార్లోటా సైనిక వైమానిక స్థావరం, ఫ్యూర్టే టియునా మిలిటరీ బేస్‌తో పాటు మిరాండా, లా గౌయిరా, అరాగువా రాష్ట్రాల్లోని సైనిక, పౌర లక్ష్యాలపై దాడులు జరిగాయని వెనెజువెలా ప్రభుత్వం పేర్కొంది. “మా దేశంలోని చమురు, ఖనిజ వనరులను స్వాధీనం చేసుకోవాలనే దురుద్దేశంతోనే అమెరికా ఈ దురాక్రమణకు పాల్పడింది. మా రాజకీయ స్వాతంత్ర్యాన్ని బలవంతంగా దెబ్బతీయాలని చూస్తున్నారు, కానీ అది ఎప్పటికీ జరగదు,” అని మదురో ప్రభుత్వం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. ఈ దాడులపై అమెరికా ప్రభుత్వం నుంచి (వైట్‌హౌస్, పెంటగాన్) ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకే వెనెజువెలాలోని కొన్ని ప్రాంతాలపై దాడులు జరుగుతున్నాయని పేరు చెప్పడానికి ఇష్టపడని అమెరికా అధికారులు కొన్ని మీడియా సంస్థలకు తెలిపినట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు వెలువడుతున్నాయి. మరోవైపు, “కొనసాగుతున్న సైనిక కార్యకలాపాల” కారణంగా వెనెజువెలా గగనతలంలో తమ వాణిజ్య విమానాల రాకపోకలను అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నిషేధించింది. ఈ ఘటనపై పొరుగు దేశమైన కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో స్పందించారు. కారకాస్‌పై మిస్సైళ్లతో బాంబు దాడులు జరుగుతున్నాయని, ఐక్యరాజ్యసమితి వెంటనే అత్యవసరంగా సమావేశం కావాలని ఆయన సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు.




# ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా క్రికెట్‌కు వీడ్కోలు



ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్నట్టు వెల్లడించాడు. ఇంగ్లండ్‌తో ఆదివారం ఇక్కడ ప్రారంభమయ్యే యాషెస్ ఐదో టెస్ట్ తన కెరీర్‌లో చివరిదని శుక్రవారం ప్రకటించాడు. పాకిస్థాన్‌లో జన్మించిన ఖవాజా ఆస్ట్రేలియా తరపున ఆడిన తొలి ముస్లిమ్ క్రికెటర్. తను ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు శ్రీకారం చుట్టిన సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లోనే 39 ఏళ్ల ఉస్మాన్ చివరి మ్యాచ్ ఆడుతుండడం గమనార్హం. 2018లో ఇదే మైదానంలో యాషెసలో అతడు మొదటి శతకం సాధించాడు. అంతేకాదు..ఇదే గ్రౌండ్‌లో 35వ ఏట కెరీర్‌ను పునర్‌నిర్మించుకున్న ఖవాజా ఇంగ్లండ్‌పై రెండు సెంచరీలు చేయడం విశేషం. అనంతరం మరో రెండేళ్లకు ఇంకో ఏడు శతకాలు బాది లేటు వయస్సులో పునరాగమనం చేసి అదుతేంగా ఆడిన క్రికెటర్‌గా పేరు తెచ్చుకొన్నాడు. ఇక..వెన్ను నొప్పి కారణంగా ఈ యాషెస్ సిరీస్‌లోని తొలి రెండు టెస్టులకు దూరమయ్యాడు. స్టీవెన్ స్మిత్ హఠాత్తుగా అనారోగ్యం పాలవడంతో మూడో టెస్టులో ఉస్మాన్‌కు చోటు లభించింది. ఆ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 82, రెండో ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేశాడు. ఆ తర్వాత నాలుగో టెస్టులో (29,0) విఫలమయ్యాడు. కాగా ఆఖరిదైన ఐదో టెస్టులోనూ ఆడనున్నాడు. ఆస్ట్రేలియా క్రికెట్‌లో జాత్యహంకారం దారుణంగా ఉందని ఖవాజా కుండబద్దలు కొట్టాడు. ఆటతీరుపై కాకుండా తన మతం నేపథ్యంగా మీడియా, మాజీ క్రికెటర్లు తనపై విమర్శలు గుప్పించడాన్ని గర్హించాడు. యాషెస్ సిరీస్ పెర్త్ టెస్ట్‌లో తన వైఫల్యాన్ని ఆ కోణంలోనే చూశారని మండిపడ్డాడు. 'ఆ టెస్ట్‌కు సన్నద్ధం కాకుండా నేను గోల్‌ఫ్ ఆటకే ప్రాధాన్యమిచ్చానని నిందించారు. గోల్‌ఫ్ ఆడి గాయపడ్డాడని విమర్శించారు' అని ఖవాజా వాపోయాడు. 2017లో సిడ్నీ టెస్ట్ సందరరేగా తనకు ఎదురైన మరో చేదు అనుభవాన్ని కూడా ఉస్మాన్ గుర్తు చేసుకున్నాడు.

# 2026లో విరాట్ కోహ్లీని ఊరిస్తున్న ప్రపంచ రికార్డులు



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 2025 సంవత్సరాన్ని గ్రాండ్‌గా ముగించాడు. టెస్టు రిటైర్మెంట్ మినహా, విరాట్‌ఈ ఏడాది తన కలల ఐపీఎల్ కప్పును అందుకున్నాడు. ఇక వన్డేల్లోనే ఆడుతున్న కోహ్లీ చివర్లో సౌతాఫ్రికా సిరీస్‌లో అత్యుత్తమ ఫామ్ కనబర్చాడు. మూడు మ్యాచ్‌ల్లో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో సత్తా చాటుకున్నాడు. దీంతో ఐసీసీ వన్డే ర్యాకింగ్స్‌లో విరాట్ రెండో స్థానం దక్కించుకున్నాడు.

ఇక కొత్త సంవత్సరం 2026లోనూ అతడి జోష్ అలాగే కొనసాగాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే విరాట్ ఈ ఏడాది తన కెరీర్‌లో మూడు మైలురాళ్లు అందుకునే అవకాశం ఉంది. అందులో ఒక అరుదైన రికార్డును ఇదే నెల (జనవరి)లో న్యూజిలాండ్ సిరీస్‌లోనే బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. మరి విరాట్‌ను కొత్త ఏడాదిలో ఊరిస్తున్న రికార్డులు ఏంటో తెలుసుకుందాం!

గత 18 సీజన్లుగా విరాట్ కోహ్లీ ఐపీఎల్?లో పరుగుల వరద పారిస్తున్నాడు. 2008 నుంచి 2025 దాకా విరాట్ 267 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 259 ఇన్నింగ్స్‌ల్లో అతడు 8,681 పరుగులు చేశాడు. అయితే రానున్న ఎడిషన్‌లో విరాట్ మరో 339 పరుగులు చేస్తే 9 వేల రన్స్ పూర్తవుతాయి. దీంతో ఈ మార్క్ టచ్ చేసిన తొలి బ్యాటర్ అవుతాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ తర్వాత సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ 7,046 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. నెం 2 వన్డే బ్యాటర్ విరాట్ కోహ్లీ ముంగిట అరుదైన ఘనత అందుకునే ఛాన్స్ ఛాన్స్ ఉంది. వన్డేల్లో ఇప్పటికే శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్ చేసిన విరాట్‌ను మరో అరుదైన మైలురాయి ఊరిస్తోంది. ఇప్పటిదాకా వన్డేల్లో విరాట్ 14,557 (308 మ్యాచ్‌లు) పరుగులు చేశాడు. ఇంకో 443 పరుగులు చేస్తే అతడు 15 వేల మైల్‌స్టోన్ అందుకుంటాడు.

దీంతో వన్డే ఫార్మాట్‌లో వరల్డ్‌లోనే ఈ మైలురాయి అందుకున్న రెండో క్రికెటర్‌గా నిలుస్తాడు. అతడి కంటే ముందు భారత దిగ్గజం సచిన్ తెందూల్కర్ ఈ రికార్డ్ సాధించాడు. ఇప్పటివరకు వన్డేల్లో 15,000 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక క్రికెటర్‌గా సచిన్ కొనసాగుతున్నాడు. అలాగే వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా 18,426 టాప్‌లో ఉన్నాడు.

టీమ్‌ఇండియా సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ఆడనుంది. జనవరి 11న సిరీస్ ప్రారంభం కానుంది. అయితే ఈ సిరీస్‌లోనే మాజీ క్రికెటర్ సంగక్కర రికార్డ్?ను విరాట్ బ్రేక్ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో 623 ఇన్నింగ్స్‌లలో విరాట్ 27,975 పరుగులు చేశాడు. మరో 42 పరుగులు చేస్తే, ఈ విషయంలో సంగక్కర (28,016 పరుగులు)ను అధిగమిస్తాడు. అప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రెండో క్రికెటర్‌గా విరాట్ రికార్డు స ృష్టిస్తాడు.




# ‘లెనిన్’ మూవీలో ‘భారతి’గా భాగ్యశ్రీ



అక్కినేని అఖిల్ హీరోగా, మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘లెనిన్’. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ కీలకమైన అప్డేట్ ఇచ్చారు. ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆమె ‘భారతి’ అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు.

నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ పోస్టర్‌ను పంచుకుంది. “లెనిన్ ప్రేమ.. భారతిని పరిచయం చేస్తున్నాం” అనే క్యాప్షన్‌తో పోస్టర్‌ను రిలీజ్ చేసింది. అంతేకాకుండా, సినిమా నుంచి మొదటి సింగిల్‌ను జనవరి 5న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ పోస్టర్ ద్వారా 2026 వేసవిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.

నిజానికి ఈ సినిమాలో కథానాయికగా మొదట శ్రీలీలను ఎంపిక చేశారు. అయితే, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారు. గతంలో అఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.

‘యుద్ధం కంటే హింసాత్మకమైనది ప్రేమలో లేదు’ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి అక్కినేని నాగార్జున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, నవీన్ కుమార్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# 4న ‘మనశంకర వరప్రసాద్ గారు’ టీజర్ విడుల



చిరంజీవి, నయనతార జోడీగా నటించిన సినిమా ‘మన శంకర వరప్రసాద్ గారు’. ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్ జోనర్‌లో ఈ సినిమా తెరకెక్కింది. సంక్రాంతికి వస్తుండటం, అనిల్ రావిపూడి- చిరు కాంబో కావటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ ట్రైలర్‌ను ఈనెల 4న విడుదల చేయబోతున్నట్లుగా నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ వెల్లడించింది. గతేడాది ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో అనిల్ రావిపూడి బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన విషయం తెలిసిందే. మన శంకరవరప్రసాద్ గారు సినిమాలో వెంకటేష్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు.

# మల్టీప్లెక్స్ బిజినెస్‌లో అడుగుపెడుతున్న అల్లు అర్జున్...



పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ ‘పుష్ప 2’ తర్వాత కొత్త స్థాయికి చేరింది. ఈ సినిమా ఘన విజయంతో అల్లు అర్జున్ దేశీయ సరిహద్దులను దాటి ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌ను కూడా లక్ష్యంగా పెట్టుకున్నాడు. మాస్ ఇమేజ్, స్టైల్, ఫ్యాన్ ఫాలోయింగ్ ఇలా అన్ని విభాగాల్లో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో రూపొందిస్తున్న ఈ సినిమాకు మేకర్స్ ఏకంగా రూ.800 కోట్ల బడ్జెట్ కేటాయించారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో దీపికా పదుకొనే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్లుగా నటిస్తున్నట్లు తెలిసింది. ఇండస్ట్రీలో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. కేవలం సినిమాలే కాక, అల్లు అర్జున్ ఇప్పుడు బిజినెస్ రంగంలోనూ అడుగుపెట్టాడు. ‘అల్లు సినిమాస్’ పేరుతో హైదరాబాద్ కోకాపేటలో ఓ గ్రాండ్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించబోతున్నాడు. ఇది దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్‌గా ఉండబోతోంది. మల్టీప్లెక్స్‌లో ఫ్యాన్స్‌కు అంతర్జాతీయ స్థాయి అనుభూతి అందించడానికి అన్ని ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. 75 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, అద్భుతమైన విజువల్స్ కోసం డాల్బీ విజన్ 3డీ ప్రొజెక్షన్, పవర్‌ఫుల్ సౌండ్ కోసం డాల్బీ అట్మాస్ సిస్టమ్, ఇలా ప్రతి అంశాన్ని టాప్ లెవల్‌లో డిజైన్ చేస్తున్నారు.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**